# వేలూరులో బీజేపీ రచ్చబండ కార్యక్రమం

## ప్రభుత్వ పథకాలు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలి : బొల్లిపల్లి తిరుపతి రెడ్డి

**వర్గల్ / గజ్వేల్ (ప్రజా స్వరం ) :** నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల ప్రధాని పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంకల్పంతో సహకార కార్యక్రమాలలో భాగంగా మెదక్ పార్లిమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు , జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశాల మేరకు వర్గల్ మండలంలోని వేలూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశం ఎంతో అభివృద్ధి చెందింది అని ప్రపంచ దేశాలలో భారత దేశం ఎంతో ప్రఖ్యాతినీ సంపాదించిందని అన్నారు. అంతర్గతంగా సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో ప్రతీ గ్రామంలో నిరుపేదలకు వరకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఆయన అహర్నిశలు కష్టపడుతున్నారు అని చెప్పుకొచ్చారు. అటువంటి గొప్ప నాయకుడికీ ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాలు గౌడ్, రాజు యాదవ్ మరియు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, %ాదీజ% మోర్చ మాజీ అధ్యక్షులు ఉప్పరి



షేకర్, రేణుదాస్, శ్రీకాంత్, పవన్, మధు, మహమ్మద్, తోట ప్రభాకర్ ,మహేష్, రవి, గాలయ్య, భాను, నర్సంలు, సత్తయ్య, యాదగిరి మరియు కుమార్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రాజీ మార్గమే రాజమార్గం..

## - జిల్లా వ్యాప్తంగా 6039 కేసులు పరిష్కారం... - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. నీలిమ..

**మెదక్ జూన్ 14 (ప్రజా స్వరం)** రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. నీలిమ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ లోక్ అదాలత్ సేవలను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. క్షణికావేశంలో చిన్నపాటి విషయాలకు పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెట్టి అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ జాతీయ లోక్ అదాలత్లో జిల్లా వ్యాప్తంగా 6039 అన్ని రకాల కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. మొత్తం కేసుల్లో రూ.55,90,281 రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆర్ఎం. సుభవల్లి, సీనియర్ సివిల్ జడ్జ్ రూబీనా ఫాతిమా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య, మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ సాయి ప్రభాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు,



న్యాయవాదులు పోచయ్య, బాలయ్య, జీవన్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల బియ్యం తో పండగ వాతావరణం...

## - నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం...
## - జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు...
## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

**మెదక్ జూన్ 14 (ప్రజా స్వరం)** మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం. నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటి ద్వారా నెలకు 520 ఎఫ్పి షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం.



ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు (సుమారు 65%) ఇప్పటికే జిల్లాలోని 7 ఎమ్ఎల్ఎస్పి స్టోరేజ్ పాయింట్ నుంచి 520 ఎఫ్పి షాపులకు తరలించబడిందన్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం ఈ నెల 1 తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించారు. పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 న రౌండ్ టేబుల్ సమావేశం..

## - బీసీ లకు 42 % రిజర్వేషన్ కల్పించాలి.
## - తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు కోటల యాదగిరి ముదిరాజ్..

**మెదక్ జూన్ 14 (ప్రజా స్వరం)** రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు కోటల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శనివారం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆద్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం ఐబీ గెస్ట్ హౌస్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. దీని పైన ఈనెల 17 న మెదక్ జిల్లా కేంద్రం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ విజయందర్ సాగర్, పెద్ద పురం కుమార స్వామి రజక, చిన్నం నర్సింలు, జాగృతి జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల కృష్ణ, నాయకులు అంకం కృష్ణ, సదానంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# జీ7 సమ్మిట్‌కు ప్రధాని మోడీ

రెండు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యధరా ప్రాంతం, యూరోపియన్ యూనియన్‌తో భారతదేశ భాగస్వామ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుంది. పర్యటన రెండో దశలో ప్రధాని మోడీ కెనడాకు చేరుకుంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ జూన్ 16-17న కననాస్కిస్‌లో జరగనున్న జీ-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ప్రధానమంత్రి మోడీ వరుసగా ఆరోసారి జీ-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ జీ-7 దేశాలు , ఆహ్వానించబడిన ఔట్రీచ్ దేశాలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో శక్తి భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీకి సంబంధించిన సమస్యలపై చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తారు. పర్యటన చివరి దశలో ప్రధాని మోడీ జూన్ 18న క్రొయేషియాకు అధికారిక పర్యటనకు వెళ్తారు. రిపబ్లిక్ ఆఫ్ క్రొయేషియా ప్రధానమంత్రి ఆండ్రే ప్లేంకోవిచ్ ఆహ్వానం మేరకు ఇది భారత ప్రధాని మొదటి పర్యటన అవుతుంది. ఇది రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన విజయం అవుతుంది. ప్రధాని మోడీ క్రొయేషియా ప్రధాని ప్లేంకోవిచ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలనోవిచ్‌తో సమావేశమవుతారు. ఈ పర్యటన యూరోపియన్ యూనియన్ భాగస్వామ్య దేశాలతో భారత సంబంధాలను మెరుగుపరుస్తుంది. క్రొయేషియా పర్యటన అనంతరం జూన్ 19న ప్రధాని మోడీ తిరిగి భారత్‌కు రానున్నారు.

# ఇరాన్‌కు చావు దెబ్బ

దాడులకు పాల్పడింది. ఇరాన్ ఆయిల్ అండ్ సహజ వాయువు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సౌత్ పార్స్ ఫేజ్ లోని 14 ఆయిల్ రిఫైనరీలపై ఇజ్రాయెల్ డ్రోన్ లు విరుచుకుపడ్డాయి. దీంతో ఈ చమురు శుద్ధి కేంద్రాలన్నీ ధ్వంసం అయ్యాయి. ఇరాన్ లోని చమురు శుద్ధి, సహజ వాయువు ఉత్పత్తి కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఇజ్రాయెల్ పథకం రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ లోని చమురు శుద్ధి కేంద్రాలపై దాడుల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దీంతో ఈ ఘర్షణలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో టెహ్రాన్ లోని ఇరాన్ న్యూక్లియర్ ప్రాజెక్టులో భాగమైన 9 మంది సీనియర్ శాస్త్రవేత్తలను హతం చేసినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాయి. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఈ న్యూక్లియర్ ప్రాజెక్ట్ పై దాడికి పాల్పడినట్లు సమాచారం ఇచ్చింది. ఇక ఇజ్రాయెల్ జూన్ 13న జరిపిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందినట్లు తెలుస్తోంది. 329 మందికి గాయాలైనట్లు సమాచారం.

## దుబాయ్‌లో 67 అంతస్తుల భవనంలో మంటలు

వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. భవనంలోని 764 ఫ్లాట్‌లలో నివసిస్తున్న సుమారు 3,820 మందిని అత్యంత వేగంగా, సురక్షితంగా బయటకు తరలించారు.

అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఆరు గంటల పాటు అవిశ్రాంతంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రమాద స్థలంలో అంబులెన్సులు, వైద్య సిబ్బందిని కూడా మోహరించారు. అదృష్టవశాత్తూ ఈ భారీ అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అధికారులు, నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. నిరాశ్రయులైన వారికి తాత్కాలిక వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దుబాయ్ మీడియా కార్యాలయం (డీఎంవో) ఒక ప్రకటనలో తెలిపింది.

# బనకచర్ల పేరుతో ఏపీ జలదోపిడి

ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేంద్రం బనకచర్ల ప్రాజెక్టుకు 50 శాతం నిధులను గ్రాంట్‌ల రూపంలో ఇస్తూ, మిగిలిన నిధులను ఎఫ్ఆర్బీఎం పరిమితుల మినహాయింపు ద్వారా సేకరించడానికి అనుమతిస్తోందని అన్నారు. అదే సమయంలో తెలంగాణకు కాళేశ్వరం, సీతారామ, పాలమూరు వంటి ప్రాజెక్టులకు ఇలాంటి సహాయం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, భక్త రామదాసు వంటి ప్రాజెక్టులను నిలిపివేయడానికి అభ్యంతరాలు వ్యక్తం చేశారని, కానీ ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టును అనుమతులు లేకుండా ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీల గోదావరి నీటిని తరలించడం వల్ల తెలంగాణకు గణనీయమైన నీటి కొరత ఏర్పడుతుందన్నారు. ఇది పాలమూరు, కల్వకుర్తి, దిండి, నాగార్జునసాగర్ ఆయకట్టు వంటి ప్రాంతాలను ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ ప్రకారం, తెలంగాణకు 959 టీఎంసీల నీటి వాటా ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటిని కోల్పోతుందని ఆయన అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి బీఆర్ఎస్ తరపున సుప్రీం కోర్టుకును ఆశ్రయిస్తామన్నారు. ఈ సమస్యపై చర్చించడానికి తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం మరియు అన్ని పార్టీల సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలోని సీడబ్ల్యూసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కేంద్రం ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తామని ప్రకటించారు రాష్ట్ర ప్రభుత్వం జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించాలని, ప్రధానమంత్రిని కలిసి ఈ ప్రాజెక్టును ఆపాలని డిమాండ్ చేయాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు బంద్ ఆపాలని, చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దని హితవు పలికారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు మౌనం వీడాలని చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోవాలని సూచించారు.

## ఘనంగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల వేడుక

మీదుగా ఆయన స్వీకరించారు. ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను 'కల్కి' చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన 'రజాకార్' చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 'కాంతారావు ఫిల్మ్ అవార్డు'ను విజయ దేవరకొండ, 'బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు'ను సుకుమార్, 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను యండమూరి వీరేంద్రనాథ్, 'నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు'ను అట్లూరి పూర్ణ చంద్రరావు, 'పైడి జైరాజ్ అవార్డు'ను మణిరత్నం అందుకున్నారు.

# రక్తదానం చేయండి

## - ప్రాణదాతలు కండి
## - పిడుగురాళ్ల పీహెచ్సీలో రక్తదాన శిబిరం




**పిడుగురాళ్ల :** రక్తం ఇవ్వండి- ఆశను పంచండి, కలిసి మనం ప్రాణాలు కాపాడుదాం!! అనే నినాదంతో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో శనివారం పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్ .సి డాక్టర్స్ ప్రభావతి, రమాదేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఐసిటిసి సిబ్బంది, ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఎల్ .డబ్ల్యా .ఎస్. లింక్ వర్కర్స్ దీన కుమారి, సాగర్,చిన్ని, ధనలక్ష్మి పాల్గొన్నారు.

